జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం 16 నవంబర్ 2026 పేజీలు:08



క్రీడాకారులు కందనూలు జిల్లా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్

నగర్ కర్నూల్ : సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)

జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలో జిల్లా అథ్లెటి క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలకు జిల్లా నలుమూలలనుంచి భారీసంఖ్యలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మిగతా 2 లో



కురుమూర్తి ఉద్దాల ఉత్సవానికి 697 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు!

- భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యం..

ట్రాఫిక్, దొంగతనాల నివారణపై ప్రత్యేక నిఘా

- పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):

దక్షిణ తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన ఉద్దాల ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. సోమవారం జరిగే ఉత్సవానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో మొత్తం 697 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని విధుల్లో నియమించారు.

మిగతా 2 లో

విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

- మౌలానా ఆజాద్ సేవలు చిరస్మరణీయం..

ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం :

డీసీసీ అధ్యక్షుడు ఏ. సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):



విద్య సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి ఒక్కరి జీవితంలో విద్య వెలుగులు నింపే శక్తి అని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏ. సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ పట్టణంలోని క్రౌన్ గార్డెన్‌లో ఆల్ మేవా జిల్లా మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మిగతా 2 లో

మియాపూర్‌లో సాగునీటి అక్రమ వేలం..

బాధ్యులపై కేసులు నమోదు చేయాలి : సిపిఐ డిమాండ్

- నల్లకుంట చెరువు నీటిని అక్రమంగా తరలించి 100 ఎకరాల వరి పంట ఎండబెట్టారు.. అధికారుల నిర్లక్ష్యంపై సిపిఐ ఆగ్రహం

- అక్రమ వేలం వేసిన వారిపై కేసులు నమోదు చేయాలి.. మోటార్లు సీజ్ చేయాలి- చిన్నంబాయిని కరువు మండలంగా ప్రకటించాలి.. ఎండిన పంటలకు ఎకరాకు రూ.40 వేల పరిహారం చెల్లించాలి

- మిగిలిన 50 శాతం పంటను కాపాడేందుకు జూరాల నీటిని విడుదల చేయాలి.. కలెక్టర్, మంత్రి తక్షణమే స్పందించాలి

- రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం : సిపిఐ హెచ్చరిక



చిన్నంబావి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

సాగునీటిని అక్రమంగా వేలం వేసి, మోటార్ల ద్వారా ఇష్టారాజ్యంగా తరలించడంతో నల్లకుంట చెరువు వెనుక ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారని, బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, వంక గోపాల్, వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు.

మిగతా 2 లో



విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజీవ్ ముదిరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్య ద్వారానే వ్యక్తిగత వికాసంతో పాటు సామాజిక అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను గుర్తించి అవార్డులతో సత్కరించడం అభినందనీయమని, ఇలాంటి గుర్తింపులు ఉద్యోగుల్లో మరింత బాధ్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఉద్యోగుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం ఆల్ మేవా చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, ఆల్ మెవా నాయకులు ఎం.డి. అయూబ్, మంజూర్ అలీ, ఎం.డి. సిరాజ్ ఖాన్, ఎం.డి. ముక్తార్, ఖాజా మొయినుద్దీన్, హస్నొద్దీన్, ఎం.డి. ఖాదర్, కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. కలీమ్, బురెమోని చందు యాదవ్, అబ్రార్ హుస్సేన్, మజర్ ఖాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తి ఉద్దాల ఉత్సవానికి 697 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కురుమూర్తి ఆలయ ప్రాంగణంలోని పోలీస్ అవుట్‌పోస్ట్ వద్ద బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించి విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో, పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రాకపోకలకు ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక నిఘా

ఉత్సవానికి వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలిపేలా చర్యలు చేపట్టాలని, ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు.

మఫ్టీలో పోలీసుల నిఘా.. దొంగలకు చెక్!

భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని పిక్‌పాకెటింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే అవకాశాలను అరికట్టేందుకు ప్రత్యేక మఫ్టీ పోలీస్ బృందాలను రంగంలోకి దించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు.

సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

జాతర ప్రాంగణం, ప్రధాన కూడళ్లు, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ భక్తుల రద్దీకి అనుగుణంగా సిబ్బందిని అప్రమత్తం చేయనున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు.



బందోబస్తులో 697 మంది పోలీస్ సిబ్బంది

ఉద్దాల ఉత్సవం సందర్భంగా పోలీస్ శాఖ కేటాయించిన సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి.- ఎస్పీ -- 1- అదనపు ఎస్పీ -- 1- డీఎస్పీలు -- 4- సీఐలు -- 30- ఎస్ఐలు -- 61- ఏఎస్ఐలు / హెడ్ కానిస్టేబుళ్లు -- 113- పోలీస్ కానిస్టేబుళ్లు -- 282- మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు -- 82- హోంగార్డులు -- 123మొత్తం: 697 మందిఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బాలాజీ, భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వచ్చిన పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సీసీ కుంట ఎస్ఐ గోకారి, ఇతర సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.భక్తులకు పోలీసుల విజ్ఞప్తికురుమూర్తి స్వామివారి ఉద్దాల ఉత్సవానికి విచ్చేసే భక్తులందరూ పోలీస్ శాఖకు సహకరించాలని, ట్రాఫిక్, పార్కింగ్ విషయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

మియాపూర్‌లో సాగునీటి అక్రమ వేలం.. బాధ్యులపై కేసులు నమోదు చేయాలి : సిపిఐ డిమాండ్

మొదటిపేజీ తరువాయి

రైతుల కష్టాలను పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్నంబాయి మండల పరిధిలోని మియాపూర్ గ్రామంలో నల్లకుంట చెరువు, ఊర చెరువు, ఊరబావి నీటి అక్రమ వేలం, నల్లకుంట చెరువులో మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్న ప్రాంతాలు, ఎండిపోయిన వరి పంటలను ఆదివారం సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నల్లకుంట చెరువులో చేపలు పట్టుకునేందుకు మాత్రమే స్థానికులు కొందరు రూ.2 లక్షలకు వేలం పాడుకున్నారని తెలిపారు. చేపలు పట్టుకున్న అనంతరం చెరువులోని సాగునీటిని కూడా అక్రమంగా వేలం వేయడం దారుణమన్నారు.సుమారు 35 మంది రైతులు ఒక్కో మోటారుకు రూ.7 వేల చొప్పున చెల్లించి చెరువు నీటిని చెరువు ముందుభాగంలోని పొలాలకు తరలించారని ఆరోపించారు. ఈ అక్రమ నీటి తరలింపు కారణంగా చెరువు వెనుక ఆయకట్టులో సుమారు 100 ఎకరాల వరి పంటకు నీరు అందక పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 100 ఎకరాల పంట కూడా ఎండిపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే రైతులు తీవ్ర ఆందోళనతో కన్నీళ్లు పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు.చెరువులోని నీటిపై వెనుక ఆయకట్టు రైతులకే హక్కు ఉంటుందని, చెరువు ముందుభాగంలోని పొలాలకు నీటిని తరలించే హక్కు లేదని నాయకులు స్పష్టం చేశారు. చెరువులో మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తరలించడం చట్టవిరుద్ధమని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అక్రమంగా సాగునీటిని వేలం వేసిన వారితో పాటు మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని, వెంటనే మోటార్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.నల్లకుంట చెరువుతో పాటు ఊర చెరువు, ఊరబావి నీటిని కూడా వేలం వేసినట్లు ఆరోపించారు. సాగునీటిని అక్రమంగా వేలం వేస్తుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. చెరువుల్లోని నీటిని మోటార్ల ద్వారా తరలిస్తే పశువులు, గొర్రెలకు కూడా తాగునీటి సమస్య ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.







క్రీడాకారులు కందనూలు జిల్లా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈ ఎన్నికలను మున్సిపల్ చైర్మన్ తీగల సునీద్రకుమార్ జెండాఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సునీంద్ర కుమార్ మాట్లాడుతూ నగర్ కర్నూల్ జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదని,నిరంతర సాధనతో క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించా లన్నారు.క్రీ డాకారులకు మంచివేదిక కల్పించేందుకు అథ్లెటిక్స్‌అసోసియేషన్ నిరంతర కృషిచేస్తోందని,క్రమశిక్షణపట్టుదలతో సాధన చేస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు,ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, పీఈటీలు,క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన

- ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు

- అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్

ఆలంపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, అయిజ పట్టణానికి చెందిన ఉప్పరి పద్మమ్మ కీర్తిశేషులు ఉప్పరి చిన్నోనిపల్లె వెంకన్న ఆహ్వానం మేరకు ఆదివారం అయిజ పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు రఘు వెడ్స్ మన్విత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు





తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు మరియు అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ,నాగర్ దొడ్డి వెంకట రాములు , మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్

నగర్ కర్నూల్ : నవంబర్ 15 (ప్రజా జ్యోతి)



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలాలి మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ అన్నారు.ఆదివారం తైక్వాండో విద్యార్థులకు హౌసింగ్ బోర్డ్ వాసవి డిగ్రీ కాలేజ్ మైదానంలో 38 మంది తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా 12 ఎల్లో బెల్ట్,2 ఎల్లో వన్,4 గ్రీన్ బెల్ట్,17 బ్లూ బెల్ట్ మరియు ద్రువపత్రాలను విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ సునేంద్ర కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ సునేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో నేర్చుకుంటే ఆరోగ్యంగా,దృఢంగా,శక్తివంతంగా చదువులో చురుకుగా రాణిస్తారని,అదేవిదంగా అమ్మాయిలు తనకు తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ చాలా అవసరమని ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు.అనంతరం డాక్టర్. రమేష్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో నేర్చుకోవడంవల్ల చెడు అలవాట్లకు,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండటం జరుగుతుంది ప్రతి ఒక్కరూ క్రీడలు,తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు.ఆరో వార్డు కౌన్సిలర్ మక్కపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా,రాష్ట్రస్థాయిలో నాగర్ కర్నూల్ కు మంచి గుర్తింపు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో అధ్యక్షుడు డాక్టర్.తెప్ప శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్ మాస్టర్ స్వాతి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

అలంపూర్ నియోజకవర్గ మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు

ఆలంపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

వడ్డేపల్లి మండలంలోని కొంకల మరియు బుద్దమోర్సు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన వడ్డే శివరుద్ర కుమారుడు రాకేష్ వెడ్స్ మహాలక్ష్మి వివాహ వేడుకకు వారి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరంవడ్డేపల్లి మండలం బుద్దమోర్సు గ్రామానికి చెందిన కురువ శ్రీనివాసులు కుమారుడు పృథ్వీరాజ్ వెడ్స్ కవిత వివాహ వేడుకకు వారి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంకల గ్రామ సర్పంచ్ జ్యోతి వర్ధరాజు, ఉప సర్పంచ్ సంజీవ, బుద్దమోర్సు మాజీ సర్పంచ్ వెంకటేష్, వడ్డే కిష్టప్ప, మస్కె నాగేష్, బిచుపల్లి మహేష్, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



వివాహా వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

ఆలంపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి)

గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో గోవిందు కుమారుడు శ్రీనివాసులు వెడ్స్ మాధురిల మరియు అయిజ పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు నరసింహారెడ్డి కుమారుడు వినీత్ కుమార్ రెడ్డి వెడ్స్ శాన్విక ల వివాహా వేడుకల్లో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట,జయసింహ రెడ్డి, ఎస్.రాము నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి,బాసు గోపాల్, శేఖర్ నాయుడు,కంగారు తిమ్మప్ప, రొల్లి కృష్ణ,మద్దిలేటి,బాసు బొజ్జయ్య నాయుడు , హరి, గురు, నర సింహులు,వినయ్,రాము,రమేష్,తిమ్మప్ప,రాముడు, వీరేష్, మల్లి కార్జున్,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....





ప్రజాజ్యోతి

సోమవారం 16 నవంబర్ 2026

గ్రామస్తుల సహకారంతో చెరువుకు నీళ్లు మళ్లింపు

- ఊరు మీది డబ్బులు 11 లక్షల నిధుల ఖర్చుతోరెండు మోటారు పంపు చెట్లు పైపులైన్లు కొనుగోలు

- కిలోమీటర్ మేర ఆరిన్నుల పైపులైన్ ద్వారా గ్రామ పెద్ద చెరువుకు నీళ్లు ఎత్తిపోత

- మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో రెండు ట్రాన్స్ఫార్మాలు - ఈ నీళ్ల ఉధృతికి ఓపెన్ మురుగు నీటి కాలువ శుభ్రం



















నర్వ నవంబర్ 15 ప్రజాజ్యోతి

వెంకట్ గల్ల ఆంజనేయులు రిపోర్టర్ నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్చేడు గ్రామం లో గత పదిలుగా ఊరు మీద కళ్ళు దుకాణం, మద్యం బెల్ట్ షాపుల నుండి ఉసులైన 5 లక్షల రైతుల ద్వారా ఉసులైన మూడు లక్షలు, మొత్తం 11 లక్షలు డబ్బులతో గ్రామస్తులంతా ఏకస్తులై రాబోయే ఎల్నీనో జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామ పెద్ద చెరువును నింపుకోవాలనే ఆలోచనతో ఊరుకు పై భాగంలో ఉన్న సంఘం బండ సాగునీటి కాలువ నుండి పారుతున్న నీటి కి మోటర్లు అమర్చి కిలోమీటర్ మిరా ఆరించులం పైపులైను వేసి అక్కడి నుండి గ్రామం లోని ఓపెన్ డ్రైనేజీ కాల్వల ద్వారా గ్రామ పెద్ద చెరువులోనికి నీటిని మళ్ళించారు, దీంతో గ్రామములోని 30 40 ఏళ్లుగా మురికి మడుగులుగా వాడల్లోని కాలువల సహితం ఈ నీటి ఉధృతికి మురుగునీటి గుంటలన్ని శుభ్రంగా ఏర్పడి చెరువులోనికి వెళ్లింది, దీంతో గ్రామ ప్రజలు దళిత కాలనీవాసులు ఈ డ్రైనేజీల మురుగు దుర్గంధపు వాసన నుండి కాస్త ఊపిరి పీల్చు ఉన్నంతగా అయిందని ఆసందం వ్యక్తం చేస్తున్నారు, ఈ నీటితో పెద్ద చెరువును నింపుకుంటే ఆ ప్రాంతంలోని వ్యవసాయ బోర్లకు గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశం ఉందని ఆలోచన తో గ్రామం మీని డబ్బులు అన్ని ఖర్చుపెట్టి ఈ నీటిని చెరువులోనికి మళ్ళించామని గ్రామ సర్పంచ్ లింగమ్మలందకాడి మన్యం, కాంగ్రెస్ మండల పార్టీ శ్రీశైలం అధ్యక్షులు నెట్టెంపాడు వెంకటయ్య, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్కే మహేష్, నాయకులు గోలుబండ వెంకటేష్ తో పాటు గ్రామస్తులు తదితరులు తెలిపారు, ఈ విషయాన్ని మంత్రి గారితో విన్నవించగా ఆయన సహకారంతో రెండు ట్రాన్స్ఫార్మాలను మంత్రి వాకిటి శ్రీహరి అందజేసి మాకు సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

అరుణాచల గిరిప్రదక్షిణకు సూపర్ లగ్జరీ బస్సు - డిపో మేనేజర్ యాదయ్య

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)

కార్తీక మాసం పౌర్ణమిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ డిపో నుండి భక్తుల సౌకర్యార్థం అరుణాచల గిరిప్రదక్షిణకు నాగర్ కర్నూల్ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపుతున్నట్లు డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక బస్సు ఈ నెల 22 (ఆదివారం) సాయంత్రం 7:00 గంటలకు నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ నుండి బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం మరియు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 23న, (సోమవారం) రాత్రికి అరుణాచలం చేరుకొని,24 వ తేది మంగళవారం-పౌర్ణమి రోజున పవిత్ర గిరిప్రదక్షిణ అనంతరము సాయంత్రం అరుణాచలం నుండి తిరుగు ప్రయాణం 25న,బుధవారం ఉదయం నాగర్ కర్నూల్ చేరుకొంటుందని అన్నారు. టికెట్ చార్జీలు పెద్దలకు 3,600,పిల్లలకు, 2,400 రూపాయలు నిర్ణంచడం జరిగిందన్నారు.అడ్వాన్స్‌రిజర్వేషన్ కు 9959226288-9885042895-9640423165-94904 11591 నెంబర్లలో సం ప్రదించాలని అన్నారు.



జిల్లా ఆసుపత్రి నూతన సూపరిండెంట్ గా జై సింగ్ రాథోడ్

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్గా బధలిపై వచ్చిన డాక్టర్.జై సింగ్ రాథోడ్ బాధ్యతలు చేపట్టారు.ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి నుండి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ప్రస్తుతం సూపరిండెంట్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్. సుప్రియను యాదావిదిగా ప్రొఫెసర్ (ఒబీజీ) గా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



విజయవంతంగా కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం

- కీర్తిశేషులు పెద్దలు - అండపల్లి తిరుపతిరెడ్డి అండపల్లి నారాయణరెడ్డి అం డపల్లి అనంతరెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా

నాగర్ కర్నూల్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో)

వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో అనూష ప్రాజెక్ట్స్





ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శ్రీ అండపల్లి జలంధర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయం చెన్నై వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నఉచిత కంటి పొర శాస్త్ర చికిత్స శిబిరం రెండవ రోజు విజయవంతంగా కొనసాగుతుంది.ఇ ఈ శిబిరాన్ని అనూష ప్రాజెక్ట్స్ ప్రవేట్ లిమిటెడ్ అధినేత శ్రీ జలంధర్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి ఉచిత కంటి వైద్యం కొరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ యొక్క అవకాశాన్ని అచ్చంపేటని యోజకవర్గంలోని వంగూరు మండలం తో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క్యామా మల్లయ్య శంకర నేత్రాలయ డాక్టర్లు మరియు సురేష్ రెడ్డి రేణయ్య తరుణ్ రెడ్డి కృష్ణ రామాంజనేయులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు సమాజ అభివృద్ధికి కీలకం

- నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులను గుర్తించి గౌరవించడం అభినందనీయం: ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):



మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ మెవా జిల్లా మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అంకితభావంతో సేవలందించే ఉద్యోగుల కృషిని గుర్తించి, వారిని అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల్లో మరింత బాధ్యత, సేవాభావం, కార్యదక్షత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆల్ మెవా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. అయ్యూబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఖాదర్, కమిటీ సభ్యులు, నిర్వాహకులను మిథున్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అవార్డులు అందుకున్న ఉత్తమ ఉద్యోగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, మంజూర్ అలీ, సిరాజ్ ఖాన్, ముక్తార్, ఖాజా మొయినుద్దీన్, హస్నొద్దీన్, ఖాదర్, కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. కలీమ్, చందు యాదవ్, అబ్రార్ హుస్సేన్, మాజర్ ఖాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారని నిబద్ధత గల సీనియర్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ కు బీసీ కోటా కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

- ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు

బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్.



వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 15:

కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో సేవలందిస్తున్న సీనియర్ నాయకుడు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ కు బీసీ కోటా కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుడు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ ఆదివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ...పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీని వీడకుండా, పార్టీ మారని నిబద్ధత కలిగిన సీనియర్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, బీసీల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి. ఇలాంటి సీనియర్ నాయకుడి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాలని ఆయన అన్నారు.బీసీ కోటా కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించి సముచిత గుర్తింపు ఇవ్వాలని ముదిరాజ్ బిడ్డగా, కాంగ్రెస్ కార్యకర్తగా కోరుతున్నానని తెలిపారు.పార్టీ మారని నాయకుడికి పదవి ఇస్తే పార్టీకి విధేయతగా పనిచేసే కార్యకర్తలకు భరోసా ఇచ్చినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో సంజీవ్ ముదిరాజ్ కు సముచిత గౌరవం దక్కేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో ముదిరాజులే ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని అన్ని నియోజక వర్గాల్లో ఒక పార్టీ గెలుపు ఓటముల నిర్ణయాలు వారి చేతుల్లోనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ఆనంద్ గౌడ్

- నూతన వధూవరులకు ఆశీస్సులు..

ఆత్మీయులతో నాయకుల మమేకం

మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):

మహబూబ్‌నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన పలు శుభకార్యాల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షిం చారు. అనంతరం వివిధ ఆత్మీయ కార్యక్రమాల్లో పాల్గొని బంధుమిత్రులు, అభిమానులను ఆప్యాయంగా పలకరించారు.ప్రజా జీవితంలో రాజకీయ కార్యకలాపాలతో పాటు సామాజిక, కుటుంబ శుభకార్యాల్లోనూ నాయకులు భాగస్వాములు కావడం ద్వారా ప్రజలతో ఆత్మీయ సంబంధాలు మరింత బలపడతాయని ఈ పర్యటన చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ ఎం.ఏ. కలీమ్, బురెమోని చందు యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నేడు మహమ్మదాబాద్ మండలానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

మహమ్మదాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి



గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. చౌదర్‌పల్లి పెద్ద తండా గ్రామ పంచాయతీల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో అంగన్వాడీ భవన నిర్మాణం మహిళా సమాఖ్య భవనం పాఠశాలలకు కాంపౌండ్ వాల్ పారిశుద్య నిర్వహణకు మరుగుదొడ్ల నిర్మాణం,సీసీ రోడ్ల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పెన్షన్లు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని భావిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నేడు మహమ్మదాబాద్ మండలానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యం లో కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌదర్‌పల్లి సర్పంచ్ సుంకిరెడ్డి అనూష సతీష్ రెడ్డి కోరారు.

పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదు!

- గ్రామీణ యువత ఉద్యోగ కలలకు ఐక్యత ఫౌండేషన్ అండ

- 90 రోజుల ఉచిత కానిస్టేబుల్ శిక్షణ రెండో బ్యాచ్ పూర్తి

- అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





కల్వకుర్తి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు చేరువ చేయడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ రెండో బ్యాచ్ విజయవంతంగా పూర్తయింది. 90 రోజుల పాటు నిర్విరామంగా నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులను అభినందించి ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ, పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో నాణ్యమైన శిక్షణ పొందలేకపోతున్న యువతకు అండగా నిలవాలనే సంకల్పంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబ ఆర్థిక పరిస్థితిని సైతం మార్చగలదని, అభ్యర్థులు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.రెండో బ్యాచ్‌లో భాగంగా రాష్ట్రస్థాయి అధ్యాపకులతో ప్రతిరోజూ తొమ్మిది గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు రోజువారీ పరీక్షలు, వారాంతపు గ్రాండ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. అభ్యర్థులకు పోటీ పరీక్షలపై పట్టు సాధించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా శిక్షణ అందించామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఐక్యత ఫౌండేషన్




ఆధ్వర్యంలోని స్కిల్ ఫ్యాక్టరీ ద్వారా ఏఐ, ఐటీ, భాషా నైపుణ్యాలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు ఉద్యోగం సాధించాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 90 రోజుల పాటు నాణ్యమైన శిక్షణ, ఉచిత స్టడీ మెటీరియల్ అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు అండగా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్, శ్రీపతి, శ్రీనితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఈనెల 29న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు...

కల్వకుర్తి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఎంపికకు ఈనెల 29వ తేదీన కల్వకుర్తి పట్టణంలో నిర్వహించనున్నట్లు అథ్లెటిక్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ మడమోని విజయేందర్ యాదవ్,ప్రధానకార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ కమిటీ పదవీకాలం ఈనెలతో ముగియనున్న నేపథ్యంలో, జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసేందుకు ఈనెల 29న కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ కమిటీ ఎంపిక సమావేశానికి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రస్తుత కమిటీ సభ్యులతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయం 9 గంటలకు తమ అక్రిడిటేషన్ ఫారంతో పాటు హాజరుకావాలని పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో అథ్లెటిక్స్ క్రీడాభివృద్ధికి కృషి చేసే సమర్థవంతమైన జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.





భారతీయ జనతా పార్టీ

వికారాబాద్(అనంతగిరి) జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

యు. రమేశ్ కుమార్

బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు.

తాండూరు, వికారాబాద్ జిల్లా, తెలంగాణ, 501141.

rameshkumarchaitanya@gmail.com

సెల్: 9985124538

951300946

గండీడ్ మండల నూతన కార్యవర్గం 15/11/2026

SLNo.	DESIGNATION	NAME	PHONE NO.
		VICE PRESIDENTS	
1		Kavali Narasimulu	8096687604
2		Santem Venkatesh	6300353476
3		Chakali Balayya	9000186383
4		M Ganesh Goud	9398338625
		GENERAL SECRETARIES	
1		Badreeshwar	9100705359
2		Chathrapathi Srinivas	9618421533
		SECRETARIES	
1		Kaki Naresh	6304773123
2		P Venkat Reddy	9542708484
3		Bantu Krishna	7702381877
4		Kammari Narsimulu	9441726088
5		Amuka Krishna	8466041410
6		Methuku Sunitha Ramreddy	8463938929
	TREASURER	Pallavath Santhosh	9177782748
	MAHILA MORCHA	Rajeshwari	9676867304
	YUVA MORCHA	Pullari Naveen Yadav	9381694519
	KISAN MORCHA	Annasaram Kista Reddy	9652985188
	SC MORCHA	Dodya Ramulu	9948096200
	ST MORCHA	Jerpula Bhaskar	9640094234
	OBC MORCHA	Bandari Raghu	9032817501
	OFFICE SECRETARY	Godugu Srikanth	9390730409

వ్యాపారు విజయ కుమార్ రెడ్డి
మండల అధ్యక్షులు, గండీడ్
9666617169

యు. రమేష్ కుమార్
జిల్లా అధ్యక్షులు
వికారాబాద్ (అనంతగిరి) జిల్లా

మండలంలో బిజెపి బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలి - విజయ్ కుమార్ రెడ్డి

గండీడ్ నవంబర్ 15 ప్రజాజ్యోతి

గండేడ్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం నియామకం సందర్భంగా మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడువిజయ్ కుమార్ రెడ్డి కార్యవర్గ నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతన కార్యవర్గ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి దేశ సేవకు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గ నియామకంలో భాగంగా ఉపాధ్యక్షులుగా కావలి నరసింహులు చట్టం వెంకటేష్,సాకలి బాలయ్య,ఎం గణేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు గా భద్రేశ్వర్,చత్రపతి శ్రీనివాస్ కార్యదర్శులు గా కాకి నరేష్,పి వెంకట్ రెడ్డి,బంటు కృష్ణ,కమ్మరి నర్సింలు,ఎముక కృష్ణ కోశాధికారిగా పాత్లావత్ సంతోష్ మహిళా మోర్చామోత్కు సునీత రాంరెడ్డి,,యువ మోర్చా పుల్లారి నవీన్ యాదవ్,కిసాన్ మోర్చా అన్నారం కిష్టారెడ్డి,ఎస్సీ మోర్చా గా దొడ్డ రాములు ను నియమించారు.

నూతన గృహప్రవేశ వేడుకలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక!

చిన్నంబావి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

కాలం గడిచినా.. దూరాలు పెరిగినా.. చిన్ననాటి స్నేహానికి మాత్రం చెరగని ముద్రే. పదో తరగతి చదువుకున్న రోజుల్లో మొదలైన పరిచయాలు.. జీవిత ప్రయాణంలో ఎన్నో మలుపులు తిరిగినా ఆత్మీయ బంధాలుగా కొనసాగుతున్నాయి. చదువులు,ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలతో ఎవరికి వారు వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినా.. బాల్య స్నేహితుల మధ్య అనుబంధం మాత్రం చెక్కుచెదరలేదు. అలాంటి మధుర స్నేహానికి మరోసారి వేదికగా నిలిచింది ఓ మిత్రుడి నూతన గృహప్రవేశ వేడుక. చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామానికి చెందిన పబ్బా వెంకటేశ్వర గౌడ్ ఆహ్వానం మేరకు పెద్దమారూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఆయన గృహప్రవేశ వేడుకకు హాజరయ్యారు. ఎన్నేళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ.. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ.. నవ్వులు, సరదా సంభాషణలతో వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.చిన్ననాటి మిత్రులు ఎప్పటికప్పుడు కలుసుకోవాలనే ఆలోచనతో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలకు శ్రీకారం చుట్టారు. 2024 ఏప్రిల్ 5న 23 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత పెద్దమారూర్ గ్రామంలో తొలిసారిగా గెట్ టు గెదర్ నిర్వహించుకున్నారు. ఆ కలయిక అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో 2025లో పుణ్యక్షేత్రమైన సోమశిలలో మరోసారి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 2026లో సమయాభావం కారణంగా ప్రత్యేక సమ్మేళనం నిర్వహించుకోలేకపోయినా.. వివాహాలు, శుభకార్యాలు, పేరంటాలు, గృహప్రవేశాల వంటి సందర్భాల్లో కలుసుకుంటూ స్నేహబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన మిత్రులు తమ బిజీ జీవితాలకు కొంత విరామం ఇచ్చి ఇలాంటి వేడుకల్లో కలుసుకోవడం వారిలో ఆనందాన్ని నింపుతోంది.తరగతి గది జ్ఞాపకాలతో మురిసిన మిత్రులుగృహప్రవేశ వేడుకలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తరగతి గదిలో చేసిన అల్లరి.. పాఠశాల ప్రాంగణంలో ఆడుకున్న ఆటలు.. ఉపాధ్యాయుల మందలింపులు.. స్నేహితుల మధ్య సాగిన సరదా సంభాషణలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఎన్నేళ్ల తర్వాత కలుసుకున్నప్పటికీ నాటి ఆప్యాయత, అనుబంధం ఏమాత్రం తగ్గలేదని వారి పలకరింపులు చాటిచెప్పాయి.గృహప్రవేశ వేడుక



అనంతరం మిత్రులంతా మామిడి తోటలో ఒకచోట చేరి సరదాగా గడిపారు. జోకులు వేసుకుంటూ.. నవ్వులు పంచుకుంటూ.. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గడిపిన క్షణాలు వారికి ఎంతో ఆనందాన్ని కలిగించాయి. మిత్రురాలి రాకతో ఈ కలయికకు మరింత కళ వచ్చిందని, వేడుక మరింత ఆత్మీయంగా మారిందని మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఇంకా కొంతసేపు అందరూ కలిసి ఉంటే బాగుండేదనే భావన ప్రతి ఒక్కరిలో కనిపించింది. ఆ కబుర్లు.. ఆ నవ్వులు.. ఆ ఆత్మీయత మరికొంతసేపు కొనసాగితే బాగుండేదని మిత్రులు అనుకున్నారు. సంపద ఎంత ఉన్నా.. ఇలాంటి సంతోషకరమైన క్షణాలను మిత్రులతో కలిసి పంచుకున్నప్పుడే జీవితానికి అసలైన అందం వస్తుందని వారి అనుభూతులు తెలియజేశాయి.మిత్రుడి కొత్త ఇంటికి శుభాకాంక్షలు పబ్బా వెంకటేశ్వర గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన పూర్వ విద్యార్థులు ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని.. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. మిత్రుడి ఇంటి వేడుకలో అందరూ కలిసి పాల్గొనడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్. రామకృష్ణ, రాజ్ కుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ.. చిన్ననాటి మిత్రుడు వెంకటేశ్వర గౌడ్ ఆహ్వానం మేరకు గృహప్రవేశ వేడుకకు హాజరై పూర్వ విద్యార్థులందరినీ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జీవితంలో ఎవరెక్కడ ఉన్నా చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని తెలిపారు. ఇలాంటి ఆత్మీయ కలయికలు స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని, భవిష్యత్తులోనూ అందరూ ఇలాగే కలుసుకుంటూ స్నేహాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.చిన్ననాటి స్నేహం అనేది జీవితంలో మరిచిపోలేని సంపద అని.. ఎన్ని సంవత్సరాలు గడిచినా ఆ అనుబంధం మనసుల్లో చెరగని ముద్ర వేస్తుందని ఈ కలయిక మరోసారి నిరూపించింది. మిత్రుడి గృహప్రవేశ వేడుక కేవలం ఓ శుభకార్యంగా కాకుండా.. బాల్య స్నేహాన్ని మరోసారి సజీవం చేసిన మధుర సందర్భంగా నిలిచిపోయింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొండల్ రావు, టీచర్ అనుకలి శివరాముడు, రాఘవేందర్, రామకృష్ణ, ఎస్. శ్రీనివాసులు, రాజ్ కుమార్, అనుకలి విజయ్ కుమార్, విజయ్ మోహన్, ప్రకాష్, సాయిబాబు, కృపేందర్ నాయుడు, నాగరాజు, బాలరాజు, రామకృష్ణమ్మ, శ్రీవాణి, రేణుక, టీ. మహేశ్వరి, ఏ. మహేశ్వరి, విమల, హైమావతి, మాధవి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.సంపద కన్నా సంతోషం మిన్న.. ఆ సంతోషాన్ని పంచుకునే మిత్రబృందం అంతకంటే మిన్న. వెంకటేశ్వర గౌడ్ దంపతుల నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని పూర్వ విద్యార్థులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ మధుర కలయిక జ్ఞాపకాలు జీవితాంతం తమ హృదయాల్లో నిలిచిపోతాయని ఆనందం వ్యక్తం చేశారు.

